ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

అక్టోబర్ 2015

₹10



# సుబోధ



**భక్తుడు :** మనస్సు ఒక మదపుటేనుగు. దానిని విషయవాంఛల నుండి మళ్ళించడమెలా?

**శ్రీరామకృష్ణులు :** భోగవాసనలు ఉన్నంత వరకు, భగవంతుని తెలుసుకోవడానికో లేక దర్శించడానికో మనస్సు వ్యాకులత చెందదు. చిన్న పిల్లవాడు బొమ్మలతో ఆడుకుంటూ అన్నిటినీ మరచిపోతాడు. మిఠాయి ఇచ్చి పిలువు, ఏదో కాస్త తింటాడు, అంతే. కానీ ఆట బొమ్మలు నచ్చనప్పుడు, మిఠాయి నచ్చనప్పుడు, 'అమ్మ వద్దకు పోతాను' అంటాడు. అప్పుడు అతడికి మిఠాయి కూడా అక్కరలేదు. ముక్కూముఖం తెలియని వ్యక్తి ఎవరైనా వచ్చి, 'రా, మీ అమ్మ దగ్గరకు నిన్ను పిలుచుకుపోతాను' అంటే, ఆ వ్యక్తితోనే వెళ్ళిపోతాడు.

విషయవాంఛలు తీరిపోగానే భగవంతుడికై మనస్సు వ్యాకులత చెందుతుంది. ఆయనను ఎలా పొందగలను అనే చింతన మాత్రమే ఉంటుంది. ఆ స్థితిలో ఉన్న వ్యక్తితో భగవంతుని గురించి ఎవరు ఏది చెప్పినా దాన్ని అతడు వింటాడు.

భగవంతుని రూపాల పట్ల అపనమ్మకం ఉంచుకోకు. సాకారం నిజమని విశ్వసించు. తరువాత నీకు ఏ రూపం ప్రియమైనదో ఆ రూపాన్నే ధ్యానించు. భగవద్రూపాలను అంగీకరించాలి. జగద్ధాత్రీ రూపం అర్థం ఏమిటో తెలుసా? జగత్తును ధారణ చేసిందని అర్థం. ఆమె ధారణ చేయకుంటే, ఆమె పాలించకుంటే, జగత్తు క్రిందపడిపోయేది; నాశనం అయిపోయేది.

మనస్సు అనే ఏనుగును ఎవడు నియంత్రించగలడో అతడి హృదయంలో జగద్ధాత్రి విరాజిల్లుతుంది. అందుచేతనే సింహవాహినీదేవి వాహనమైన సింహం, ఏనుగును నియంత్రించి ఉంచింది.

**భక్తుడు :** మహాశయా! కాళికాదేవి మేని ఛాయ నల్లగా ఎందుకు ఉన్నది?

**శ్రీరామకృష్ణులు :** దూరం కారణం చేతనే. దగ్గరకు పోయి చూస్తే ఏ రంగూ ఉండదు. కొలను నీరు దూరం నుండి చూస్తే నల్లగా కనబడుతుంది. దగ్గరకు వెళ్ళి చేతిలోకి తీసుకొని చూస్తే ఏ రంగూ ఉండదు. దూరం నుండి ఆకాశం నీలంగా కనిపిస్తుంది. దగ్గరగా ఉన్న ఆకాశాన్ని చూడు, రంగు ఉండదు. భగవంతుణ్ణి సమీపించేకొద్దీ ఆయనకు నామరూపాలు లేవని తెలుస్తుంది. ❖


**శ్రీరామకృష్ణ ప్రభ**

రామకృష్ణ మఠం, దోమల్‌గూడ, హైదరాబాదు-500 029

ఫోన్: 040-27667799, సెల్: 8801849494

E-mail : sriramakrishnaprabha@gmail.com

నిర్వాహక సంపాదకులు: స్వామి జ్ఞానదానంద సంపాదకులు: స్వామి పరిజ్ఞేయానంద

ఆధ్యాత్మిక అమృతవాహిని
శ్రీ రామకృష్ణ ప్రభ
సంపుటం: 72 సంచిక: 10 అక్టోబర్ 2015



ప్రార్థన

**దుర్గాయై దుర్గపారాయై సారాయై సర్వకారిణ్యై ।**
**ఖ్యాత్యై తథైవ కృష్ణాయై ధూమ్రాయై సతతం నమః ॥**

కష్టాలను తొలగించేదీ, సారస్వరూపిణీ,
సర్వకార్యాలనూ ఒనర్చేదీ,
జ్ఞాన స్వరూపిణీ, కృష్ణ వర్ణం కలదీ,
ధూమ వర్ణం కలదీ అయిన దుర్గాదేవికి
ఎల్లప్పుడూ నమస్కారములు.

(శ్రీదేవీ మాహాత్మ్యం)

# సూక్తి సౌరభం

**గిరౌ కలాపీ గగనే పయోదో**
**లక్షాంతరేర్కశ్చ జలేషు పద్మమ్ ।**
**ఇందుర్ద్వి లక్షే కుముదీ స్వబంధుః**
**యోయస్య హృద్యో నహి తస్యదూరః ॥**

“కొండమీద నెమలి ఎక్కడో ఆకాశంలోని మేఘాలను చూసి ఆనందంతో నాట్యం చేస్తుంది; నీటిలోని తామరపువ్వు అనంత దూరంలో ఉన్న సూర్యుని చూసి వికసిస్తుంది; కలువల నెచ్చెలి చందమామ అనంత దూరంలో ఉన్నా వాటికి ఆనందాన్నిస్తాడు. ఈ దూరాలేవీ వాటి ఆనందానికి అడ్డురావడం లేదు. అలాగే మనస్సులో అనురాగం ఉండాలేగానీ దూరాలు ఆటంకం కావు!”

**చదువులన్ని చదివి చాల వివేకియౌ**
**కపటి కెన్నడైన కలదె ముక్తి?**
**నిర్మలాత్మకునకె నిశ్చలపు సమాధి**
**విశ్వదాభిరామ వినుర వేమ!**

“ఓ వేమా! ఎంత విద్యావంతుడై నప్పటికీ కపటం ఉన్న వ్యక్తికి ముక్తి లేదు. నిర్మలమైన మనస్సు గలవాడికే ముక్తి లభిస్తుంది.”



# శ్రీరామకృష్ణ ప్రభ శాశ్వత నిధి




ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచి పెట్టేందుకు 'శ్రీరామకృష్ణ ప్రభ' కృషి చేస్తోంది. నిధుల కొరత లేకుండా ఈ జ్ఞానయజ్ఞం నిరంతరాయంగా సాగేందుకు 'శ్రీ రామకృష్ణ ప్రభ శాశ్వతనిధి'కి ధన దానం చేసి ప్రోత్సహించాల్సిందిగా కోరుతున్నాం. దాతల పేర్లు పత్రికలో ప్రచురిస్తాం.

**మహారాజ పోషకులు......** రూ. 10,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
**రాజపోషకులు............** రూ. 5,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
**పోషకులు.................** రూ. 1,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.

| దాత పేరు | ఊరు | రూ. |
|---|---|---|
| మహా రాజపోషకులు : శ్రీమతి సుంకర అన్నపూర్ణా దేవి | గంగారం, చందా నగర్, హైదరాబాద్ | 10,116 |
| మహా రాజపోషకులు : శ్రీమతి వీణారావు కొల్లి | జూబ్లీ హిల్స్, హైదరాబాద్ | 10,000 |
| మహా రాజపోషకులు : డా॥ పి. శశికళా దేవి | గడ్డి అన్నారం, హైదరాబాద్ (తల్లిదండ్రులు కీ॥శే॥ పి. సీతాదేవి, సుబ్బారావు గార్ల జ్ఞాపకార్థం) | 10,000 |
| మహా రాజపోషకులు : డా॥ బి. యస్. ప్రసాద్ | భీమడోలు, పశ్చిమ గోదావరి జిల్లా | 10,000 |
| మహా రాజపోషకులు : శ్రీ ఎమ్. రామస్వామి | ఎమ్. అగ్రహారం, మురకమ్‌భట్, చిత్తూరు జిల్లా | 10,000 |
| రాజపోషకులు : శ్రీ మన్నెం కన్నయ్య & కన్నమ్మ | అమూల్య కాలనీ, నల్గొండ (కీ॥శే॥ మన్నెం సత్యేంద్ర కుమార్ గారి జ్ఞాపకార్థం) | 5,116 |
| పోషకులు : శ్రీమతి శివకోటి సత్యవతి | టి. సి. ఆర్. కాలనీ, విజయవాడ (కీ॥శే॥ శివకోటి కృష్ణమూర్తి గారి జ్ఞాపకార్థం) | 1,116 |
| పోషకులు : శ్రీ కె. సోమేశ్వర రావు | శ్రీనివాస నగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా | 1,000 |
| పోషకులు : శ్రీ కె. గంగులప్ప | నంద్యాల, కర్నూలు జిల్లా | 1,000 |
| పోషకులు : శ్రీ నండూరు మురళీకృష్ణ | గాంధీ నగర్, విజయవాడ | 1,000 |

## శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

ప్రియ పాఠకులారా!

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... – సర్క్యులేషన్ మేనేజర్

| చందా వివరాలు | | భారతదేశంలో | విదేశాలకు |
|---|---|---|---|
| విడి ప్రతి | : | ₹ 10 | - |
| సంవత్సర చందా | : | ₹ 100 | ₹ 1,500 |
| మూడు సంవత్సరాలకు | : | ₹ 280 | ₹ 4,500 |
| ఐదు సంవత్సరాలకు | : | ₹ 450 | ₹ 7,500 |
| ఇరవై సంవత్సరాలకు | : | ₹ 1,500 | ₹ 22,000 |

గమనిక: డిమాండ్ డ్రాఫ్ట్, మనియార్డర్లలో Ramakrishna Math, Hyderabad అని వ్రాయాలి.
పంపవలసిన చిరునామా: Sri Ramakrishna Prabha, Ramakrishna Math, Domalguda, Hyderabad - 500 029.

చందాను ఆన్‌లైన్ http://rkmath.org/srkp ద్వారా చెల్లించవచ్చు.


అన్ని వర్గాల వారికి అనువైన ఋణ మరియు డిపాజిట్ పథకములతో
మీ సేవలో....
सिंडिकेटबैंक SyndicateBank
'సిండికేట్ బ్యాంక్' వారు 'శ్రీరామకృష్ణ ప్రభ' మాసపత్రికను 1000 విద్యాసంస్థలకు ఒక సంవత్సరానికి స్పాన్సర్ చేసారు.
ఫీల్డ్ జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, హైదరాబాద్-500004

## లోపలి పేజీల్లో...


6 సంపాదకీయం
చిరకాలం చెరగని ఆ చిరునవ్వు!

8 గోరుముద్ద
మరో ప్రపంచం

9 నిద్రనే నిద్రపుచ్చు

10 పలికెడిది భాగవతం
ప్రకాశకుడు పరమాత్ముడే!

12 మన సంస్కృతి
విదేశాలలో భారతీయ సంస్కృతి

13 రామకృష్ణ భక్తి సూత్రాలు

14 జీవనోద్యానంలో మానవతా పరిమళాలు
భావం ప్రధానం!/ పొగడ్తలు వ్యక్తిత్వానికి మరకలు

15 చూడ చూడ మాణిక్యాలు...

16 పరమపదానికి రాజమార్గం
సత్యమే భగవంతుడు

18 మహాత్ముడు మెచ్చిన మధురగీతం

20 పరిప్రశ్న

21 ధీరవాణి
ప్రపంచానికి ఆదర్శం హైందవ స్త్రీ

22 ముగ్గురమ్మల మాహాత్మ్యం

24 అంతా మన చేతుల్లోనే...

26 ప్రయత్నాస్త్రం

27 యువవాణి
మనవంతు సేవ...

28 మూగప్రాణాల మౌనపాఠాలు

30 మరపురాని మహామనిషి

31 భావ కాలుష్యం

33 ముందుకు సాగిపో!

35 ఒక కథ చెబుతా...
చేసుకున్నవారికి చేసుకున్నంత!

36 భగవద్గీత - సద్గుణ సుధ
తృష్ణ తగ్గితేనే తృప్తి!

37 వికాస మంత్రాలు

38 బొమ్మల కథ
పాతివ్రత్య మహిమ


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. - సంపాదకులు



### దసరా శుభాకాంక్షలు

'శ్రీరామకృష్ణ ప్రభ' పాఠకులకు, రచయితలకు, రచయిత్రులకు, ఏజెంట్లకు, దాతలకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు. - సంపాదకులు


KCP CEMENT
CONCRETE CEMENT
Since 1958

With Best Compliments From
CHAIRMAN & MANAGING DIRECTOR
THE KCP LIMITED
KCP కంపెనీ వారు "శ్రీరామకృష్ణ ప్రభ" మాసపత్రికను
1000 గ్రంథాలయాలకు స్పాన్సర్ చేశారు

KCP Sreshtaa CEMENT
THE NEW GENERATION CEMENT

Cement Marketing Division : Plot No. 10, Gayatri Hills, MP & MLA's Colony, Road No. 10 C, Jubilee Hills, HYDERABAD - 500033.
Tel : 040-2325 3503 to 505, Fax : 2325 3500, Cell : +91 99895 97775 / 9866305145, E-mail : ramakrishna.k@kcp.co.in
Registered Office : No. 2, Dr.P.V.Cherian Crescent, Egmore, CHENNAI - 600 008. Tel : 044 66772668, Fax: 044 66772620, CIN L65991TN1941PLC001128

# చిరకాలం చెరగని ఆ చిరునవ్వు!

అది శీతాకాలం... ఎముకలు కొరికేచలి... దేశాధినేతను స్వాగతించడానికి ఉన్నతాధికారులు, సిబ్బంది బారులుతీరి నిలబడ్డారు. ఇంతలో దేశాధినేత రానే వచ్చారు. ఆయన వాహనంలో ఉన్న సామాన్లపెట్టెలను తీసుకువెళ్ళడానికి ఒక పరిచారకుడు ముందుకు వెళ్ళాడు. చలిలో గజగజ వణకుతూ వస్తున్న ఆ పరిచారకుణ్ణి చూసిన ఆ మహానేత 'ముందు నువ్వు ఉన్ని దుస్తులు వేసుకొనిరా!' అని అంటూ అతడికి ఉన్ని దుస్తులను ఇప్పించారు. ఆ పరిచారకుడు ఉన్ని దుస్తులు వేసుకొని వచ్చిన తరువాతే తన సామాన్ల పెట్టెలను తీసుకు వెళ్ళడానికి అనుమతించారాయన. అంతవరకూ బయట చలిగాలులు ఆ పరిచారకుడి శరీరాన్ని మాత్రమే వణికించాయి. కానీ ఒక దేశాధినేత ఓ సామాన్య పరిచారకుని పట్ల చూపించిన చల్లని ప్రేమాదరణ వీచికలు అతడి హృదయాన్నే కదిలించాయి.

“ఇతరుల కష్టాలను చూసి నీ హృదయం స్పందిస్తుందా? దీనులను చూసి నీ హృదయం ద్రవిస్తుందా? హృదయద్వారాలను తెరు, ఇతరుల కోసం స్పందించు” అన్న స్వామి వివేకానంద ప్రేరణ వచనాలకు సజీవ భాష్యంగా నిలచిన ఆ దేశాధినేత ఎవరు?... ఆయనే మన 'ప్రజల రాష్ట్రపతి'.

ఒకరోజు ఓ ఉద్యోగి వచ్చి తన అధికారితో 'సర్! ఈ రోజు సాయంత్రం పిల్లల్ని ప్రదర్శన శాలకు తీసుకువెళ్ళాలి. ఇంటికి కాస్త తొందరగా వెళ్ళడానికి అనుమతివ్వండి' అని కోరాడు. అందుకు ఆ అధికారి వెంటనే అంగీకరించారు. కానీ ఆ ఉద్యోగి పనిలో నిమగ్నమై ఆ విషయాన్ని మరచిపోయాడు. ఇంటికి వెళ్ళడం ఆలస్యమైంది. పిల్లలు గొడవ చేస్తారేమోనని బాధపడుతూ ఇంట్లో అడుగుపెట్టాడు. భార్య ఎదురొచ్చింది. 'పిల్లలేరి?' అని అడిగాడు. 'సాయంత్రం మీ అధికారి వచ్చి పిల్లల్ని ప్రదర్శనశాలకు తీసుకువెళ్ళారు' అని ఆమె చెప్పింది. భార్య మాటలు విన్న అతడు విస్తుపోయాడు. అధికారి సహృదయానికి మనస్సులో కృతజ్ఞతలు తెలిపాడు.

'మనం సంతోషంగా ఉండడానికి సులభమైన మార్గం, ఇతరులను సంతోషపరచడమే!' అన్న స్వామి వివేకానంద సూచనను అక్షరాలా ఆచరించిన ఆ అమృతమూర్తి ఎవరు?... ఆయనే మన 'క్షిపణి పితామహుడు'.



ఓ మహోపాధ్యాయుని వాహనం కొండకోనల నడుమ పయనిస్తోంది. ఆ వాహనం ముందు రక్షకభటుల వాహనం వెళుతోంది. అందులో ఒక సైనికుడు నిలబడి ఉన్నాడు. గంటల తరబడి అతడు అలా నిలబడి ఉండడం చూసిన ఆచార్యుని మనస్సు కలవరపడింది. ఆ సైనికుణ్ణి కూర్చోమని చెప్పడానికి చేసే ప్రయత్నాలు సఫలం కాలేదు. గమ్యస్థానం చేరిన వెంటనే ఆ సైనికుణ్ణి పిలిపించి అతడితో 'నా వల్ల మీరు చాలాసేపు నిలబడాల్సి వచ్చింది. మీరు బాగా అలసిపోయి ఉంటారు. భోజనం చేసి, విశ్రాంతి తీసుకోండి' అని ఆర్ద్రంగా అన్నారు ఆచార్యుడు. ఆ ఆత్మీయ వచనాల జల్లులో తడిసిన యువ సైనికుని మనస్సు సేదతీరింది, అలసటంతా మటుమాయమైపోయింది. వెంటనే అతడు 'మీ కోసం ఎన్ని గంటలైనా నిలబడతాను సార్!' అని స్పందించాడు.

ప్రేమాప్యాయతలతో పలికిన మాటలకు ఎంత శక్తి ఉంటుందో, ఇతరులను ఎంత ప్రభావితం చేస్తాయో చెబుతూ... 'ఎవరి జీవితం ప్రేమమయమో, ఎవరి జీవితం స్వార్థరహితమో అలాంటి వ్యక్తి పలికిన ప్రతి మాటా హృదయపులోతులను తాకుతుంది' అన్న స్వామి వివేకానంద శక్తిమంత్రాన్ని జీవితాంతం ఆచరించిన ఆ ఆచార్యుడెవరు?... అసమాన వ్యక్తిగా ఎదిగిన అతి సామాన్యుడు మన 'భారతరత్నం'.

**మనం కూడా భారతరత్నాలమే...:** అబ్దుల్ కలామ్ జీవితం నుండి ఉదహరించిన పై సంఘటనలన్నీ అత్యంత సాధారణమైనవే! మనమందరమూ చేయగలిగినవే! మన జీవితంలో కూడా ప్రతిరోజూ ఇలాంటి సందర్భాలెన్నో చోటుచేసు కుంటాయి. కానీ మహాత్ములకూ, మనకూ మధ్య తేడా ఆయా సందర్భాల్లో స్పందించే తీరే! నేటి సమాజంలో కుటుంబంలో గానీ, బయటగానీ ఒకరినొకరు పట్టించుకునే పరిస్థితులే లేవు. ఒకరితో ఒకరు మనస్సు విప్పి మాట్లాడుకునేందుకు సమయమే లేదు. జీవితంలో ఆస్తిపాస్తులు సంపాదించాలనే తపన, భోగభాగ్యాలతో సుఖంగా జీవించాలనే ఆరాటమే తప్ప మన వాళ్ళ కోసం, మన చుట్టూ ఉన్నవాళ్ళ కోసం ఆలోచించాలన్న భావనే కరవైపోతోంది.

ఒక వ్యక్తి మహామేధావి కావచ్చు; ఎన్నో మహత్కార్యాలు సాధించవచ్చు; ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించవచ్చు... ఈ అర్హతలను బట్టి అతడి వ్యక్తిత్వాన్ని నిర్ధరించగలమా?

మహావ్యక్తి అని తీర్మానించగలమా? అందుకు సమాధానంగా స్వామి వివేకానంద "ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని తెలుసుకోవాలంటే అతడు సాధించిన అసాధారణ కార్యాలను చూడవద్దు. అతి సాధారణ విషయాలలో అతడు వ్యవహరించే తీరును గమనించు. అప్పుడు అతడి నిజమైన వ్యక్తిత్వం బయటపడుతుంది" అని అంటారు.

సాధారణ విషయాలలో వ్యవహరించే తీరే మన వ్యక్తిత్వాన్ని తెలుపుతుందన్న స్వామీజీ నిర్వచనానికి అద్భుతరూపంగా నిలచిన భారతరత్నం అబ్దుల్ కలామ్. మన 'భారతరత్నం' మెచ్చేలా జీవించాలంటే మనం చేసే కార్యకలాపాలలో ఋజువర్తనం, క్రమశిక్షణ, నిజాయతీ, అంకితభావం కనబరిస్తేచాలు; సాటి మానవులతో వ్యవహరించినప్పుడు మానవత్వాన్ని ప్రదర్శిస్తేచాలు. అప్పుడు మనం కూడా భారతమాత ముద్దు బిడ్డలమే! భారతరత్నాలమే!

**పులకించిన భారతావని...:** నేడు యావత్ భారతజాతీ కలామ్‌ను మహనీయునిగా, మహోన్నతునిగా, మహామనీషిగా కీర్తిస్తూ నీరాజనాలర్పిస్తుందంటే అందుకు కారణం... ఆయన దేశ అత్యున్నత పదవిని అధిరోహించారనా? భారతసైన్యం అమ్ములపొదిలో అస్త్రాలను అమర్చి 'క్షిపణి పితామహుని'గా పేరుగాంచారనా? శస్త్ర, శాస్త్ర, సాంకేతిక రంగాలలో పరిశోధనలు చేసి 'భారతరత్నం'గా వెలుగొందారనా? భారత యువతకు దిశానిర్దేశం చేసి 'మహాచార్యుని'గా ఎనలేని కీర్తిని ఆర్జించారనా? ఈ ప్రశ్నలకు సమాధానం స్వామి వివేకానంద మాటల్లోనే...

"ఒక వ్యక్తిని మహోన్నత స్థితికి చేర్చగలిగేది హృదయమే! మేధస్సు కాదు! ఎందుకంటే, హృదయం ద్వారా భగవంతుడు మాట్లాడతాడు. బుద్ధి ద్వారా మనిషి మాట్లాడతాడు. అందువల్ల ముందు విశాల హృదయాన్ని అలవరచుకోండి".

అబ్దుల్ కలామ్ మహోన్నత వ్యక్తిత్వం సకల భారతావనినీ పులకింపజేసిందంటే, సమస్త భారతజాతినీ ఆకర్షించిందంటే అందుకు కారణం... ఆయన స్వచ్ఛమైన హృదయక్షేత్రంలో విరబూసిన నిరాడంబరత, వినమ్రత, నిస్వార్థత, నిజాయతీ, ఋజువర్తనం, మృదుభాషణం, సేవాభావం... అనే విలువల కుసుమాల సుగంధ పరిమళాలే!

**కలకాలం కలామ్ చిరునవ్వు...:** నాడు 'లేవండి! మేల్కొండి! గమ్యం చేరేవరకూ ఆగకండి' అంటూ తన సింహగర్జనతో నిద్రాణమై ఉన్న భారతజాతిని మేల్కొల్పారు యుగనాయక వివేకానంద. అదే భావనతో నేడు 'కలల సాకారానికి నిద్రపోనివ్వకుండా చేసేదే కల' అంటూ యువతరాన్ని నిద్రపోనివ్వకుండా చేసారు కలల కలామ్.

ఒకరు నిద్రమత్తులో ఉన్న భారతజాతిని మేల్కొలిపితే, ఇంకొకరు కలల సాకారానికి నిద్రపోకుండా శ్రమించాలని నిర్దేశించారు. స్వామి వివేకానంద బాటలో పయనించి దేశపురోగతి కోసం, యువత ప్రగతి కోసం తపించిన కలామ్ మోముపై చిరునవ్వు కలకాలం ఉండాలంటే మనం ఏం చేయాలి?

మన కోసం కలలు కన్న కలామ్ ఇక లేరని తెలిసిన మరుక్షణమే దేశప్రజలు కలామ్ స్మృతులను స్మరించుకుంటూ తమ అభిమానాన్నీ, ఆరాధనాభావాన్నీ చాటుకున్నారు. కానీ ఇప్పుడు మనం చేయాల్సింది వ్యక్తిని ఆరాధించడం కన్నా వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకొని మన జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి ప్రాధాన్యమివ్వాలి.

నేటితరం తల్లితండ్రుల పట్ల ఆరాధనాభావాన్నీ; గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్నీ; దేశం పట్ల భక్తిభావాన్నీ పెంపొందించుకోవాలన్న ఆయన సూచనలను ఆచరణలో చూపించాలి. 'ఈ భువిపై నా చివరిరోజు ముగిసిన వెంటనే నిన్ను చేరుకుంటానమ్మా' అన్న ఆయన మాటలే అమ్మ పట్ల ఆయనకున్న అనురాగానికి నిదర్శనం. అలాగే, ఉపాధ్యాయులు, ఆచార్యుల పట్ల జీవితాంతం కృతజ్ఞతా భావంతో మెలిగేవారు. దేశాభివృద్ధి కోసం, దీనజనుల ఉద్ధరణ



కోసం తపించారు. విద్య, వైద్య, సమాచార, సాంకేతిక, వ్యవసాయ, రక్షణ, అంతరిక్ష, అణుశక్తి రంగాలలో దేశాన్ని అగ్రగామిగా నిలపాలని ఆరాటపడ్డారు.

యువతలో ప్రతికూలభావాలు అధికమవుతున్నాయనీ; ఆత్మన్యూనతాభావం పెరిగిపోతుందనీ; మనోనిగ్రహంలేక దురలవాట్లకు బానిసైపోతుందనీ ఆవేదన చెందారు. యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి శ్రమించాలని సూచించారు. అందం ఉండేది మోహంలో కాదని, హృదయంలోనేనని అందుకు హృదయసౌందర్యాన్ని పెంచే విలువలను పెంపొందించుకోవాలని నిర్దేశించారు... ఇలా నేటియువతకు స్ఫూర్తి సందేశాన్నిచ్చారు, ప్రగతి బాటను చూపించారు.

ఆ మహనీయుని మోముపై చిరునవ్వు కలకాలం నిలవాలంటే, మనం ఆయన చూపిన బాటలో నడవాలి, ఆయన వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలి. వ్యక్తిఉన్నతి, దేశప్రగతి సాధించినప్పుడే కలామ్ కలలు సాకారం చేసినవారమవుతాం. అందుకు వట్టి మాటలు కట్టి పెట్టి, గట్టి మేలు తలపెట్టాలి! ❖

సర్వజీవులలయందూ బుద్ధిరూపంగా ప్రతిష్ఠితమై ఉన్న దేవికి మాటిమాటికీ నమస్కారములు. - దేవీ మాహాత్మ్యం

# మరో ప్రపంచం

ఈ ప్రపంచంలో కలతలు, కలహాల మధ్య సతమతమవుతూ, ఈ బాధలు పడలేక మనిషి ఎప్పుడూ ఆనందంతో నిండిన 'మరో ప్రపంచం' సృష్టించాలనుకుంటాడు. అది సాధ్యమా? మారాల్సింది మనిషా? లేక ప్రపంచమా? దేశాల మధ్య ప్రహరీగోడలు కట్టుకుంటున్న ఈ రోజుల్లో మనిషి స్వార్థానికి, అత్యాశలకు అంతులేకుండా పోయింది. కొనితెచ్చుకున్న కష్టాలకు ఎవరు బాధ్యులు? ప్రపంచాన్ని ద్వేషిస్తూ, ప్రపంచ శాంతిని తమ స్వార్థానికి బలి పెడుతున్నారు కొందరు. ప్రపంచ పరిస్థితులను సహనంతో ఎదుర్కోడానికి బదులుగా విధ్వంసానికి పాల్పడుతున్నారు మరికొందరు.

స్వార్థరాహిత్యం కష్టాలకు దారితీయదు. పైపెచ్చు కష్టాన్ని ఆనందంగా ఎదుర్కొనే శక్తినిస్తుంది. స్వామి వివేకానంద మాటల్లో:



"శిశువును ప్రసవించే సమయంలో తల్లిపడే యాతన ఎలాంటిదో ఊహించండి. అప్పుడు ఆమె ఆనందిస్తుందా? తప్పక ఆనందం పొందుతుంది. ఉపవాసాలు ఉండి, ప్రార్థనలు సలిపి, ముహూర్తానికై ఆమె ఎదురుచూస్తుంది. ఆ ముహూర్తంపట్ల ఆమెకున్న మక్కువ సర్వోత్కృష్టమైనది. ఎందుకు? మాతృప్రేమలో స్వార్థం లేకపోవడమే అందుకు కారణం.

ఆనందం వద్దని ఎవరంటారు? యాతన వస్తుంది. దాన్నీ ఆహ్వానించు. దోమ ఒకటి ఒక ఎద్దుకొమ్ము మీద వాలింది. పాపం ఆ దోమ అంతరాత్మ దాన్ని బాధించింది. వృషభాన్ని ఉద్దేశించి అది ఇలా అంది: 'ఓ వృషభమా! చాలా సేపటి నుండి నీ కొమ్ము మీద వాలి ఉన్నాను. బహుశ నీకు చాలా శ్రమ కలిగి ఉంటుంది. ఇందుకు ఎంతో విచారిస్తున్నాను, ఇక పోతాను'.

అందుకు ఎద్దు ఇలా బదులిచ్చింది: 'అబ్బే! అలా అనుకోవద్దు. నాకేమీ బాధ కలుగలేదు. నీ యావత్తు కుటుంబాన్ని తీసుకొచ్చి నా కొమ్ము మీద కాపురముండు. నీ వల్లగానీ, నీ కుటుంబంవల్లగానీ నాకు ఎలాంటి కష్టం కలుగబోదు'.

యాతనను గురించి మనం ఇలా ఎందుకు చెప్పలేకున్నాం. సాహసోపేతులమై ఉండడం అంటే 'తల్లి' పట్ల ప్రగాఢ విశ్వాసం కలిగివుండడమే."

స్వామి వివేకానంద బోధనలోని సారాన్ని గ్రహించి నిస్వార్థానికి ప్రతిరూపమైన జగజ్జననిపై భక్తి విశ్వాసాలను పెంచుకొని, ధైర్యంగా ఈ ప్రపంచాన్ని ఎదుర్కొందాం, ఆనందాన్ని పంచుకుందాం. ❖

## పండుగలు-పర్వదినాలు

**అక్టోబర్ - 2015**

| | | |
|---|---|---|
| 06 | మంగళవారం | స్వామి అభేదానంద జయంతి |
| 08 | గురువారం | ఏకాదశి |
| 12 | సోమవారం | స్వామి అఖండానంద జయంతి |
| 21 | బుధవారం | మహా అష్టమి |
| 22 | గురువారం | విజయదశమి |
| 23 | శుక్రవారం | ఏకాదశి |
| 27 | మంగళవారం | లక్ష్మీపూజ |

**నవంబర్ - 2015**

| | | |
|---|---|---|
| 07 | శనివారం | ఏకాదశి |
| 10 | మంగళవారం | కాళీపూజ |
| 11 | బుధవారం | దీపావళి |
| 22 | ఆదివారం | ఏకాదశి |
| 23 | సోమవారం | స్వామి సుబోధానంద జయంతి |
| 25 | బుధవారం | స్వామి విజ్ఞానానంద జయంతి |

# నిద్రనే నిద్రపుచ్చు

- బ్రహ్మచారి శ్యామ్



సార్గాచి ఆశ్రమంలో సంధ్యాహారతి అనంతరం ఆశ్రమవాసులూ, భక్తులూ స్వామి అఖండానంద మహరాజ్‌కి ప్రణామం చేసుకోవడానికి వెళ్ళేవారు. వారి పెదవుల నుండి జాలువారే హిమాలయ పర్యటన అనుభవాలను వినడానికి వారి పాదాలమ్రోల వాలిపోయేవారు. అఖండానంద మహరాజ్‌కు కూడా సాహసంతో కూడిన ఆ అద్భుత విహారానికి సంబంధించిన జ్ఞాపకాలు భక్తులతో పంచుకోవడం వాడుక, వేడుక. వారు తమ అనుభవాలను భక్తులతో ఈ విధంగా ముచ్చటించారు:

ఒకసారి నేను హిమాలయాల్లోని ఒక కొండ శిఖరంపైన ఉన్న నిర్జన ప్రదేశంలో ఒక పూరి గుడిసెను చూశాను. పక్కన ఉన్న కొండలపై నుండి కిందికి ప్రవహించే జలపాతాలు యోగసాధనకు స్ఫూర్తిదాయకంగా అనిపించాయి. నేను ఆ ప్రదేశాన్ని ఆవాసంగా చేసుకొని సాధనకు సంకల్పించాను. కానీ అక్కడున్న గొర్రెలకాపరులు 'స్వామీ! ఈ ప్రదేశం నుండి నీరు కావాలంటే ఎంతో కిందికి దిగి వెళ్ళాలి. అదీగాక ఇది క్రూరమృగాలు సంచరించే స్థలం' అంటూ వారించారు.

గొర్రెలకాపరులు నన్ను తమ గ్రామానికి తీసుకువెళ్ళారు. వారి గ్రామంలో నాకు ఒక గదిని ఏర్పాటు చేసి చలిమంట కూడా వేసారు. భగభగమండే ఆ మంటలు నాలో వైరాగ్యాగ్నిని ప్రజ్వలింపజేశాయి. అప్పుడు ఆ గొర్రెలకాపరుల మాటలు విని, భగవంతునిపై విశ్వాసాన్ని కోల్పోయినందుకు సిగ్గుపడ్డాను. వెంటనే తిరిగి ఆ కొండ మీద గుడిసెలోకి వెళ్ళిపోయాను. ఆ రాత్రంతా నిద్రను త్యజించి, అక్కడే ప్రగాఢ ధ్యానంలో మునిగిపోయాను. క్రూరమృగాల నుండిగానీ, ఇంకెలాంటి ఆపదగానీ సంభవించలేదు. జరగకూడనిది ఏదీ జరగలేదు.

స్వామి బ్రహ్మానంద మహరాజ్ ఇలా అనేవారు: "యోగి రోజుకు నాలుగు గంటలు మాత్రమే నిద్రిస్తాడు. భోగి ఆరు గంటలు లేదా అంతకంటే ఎక్కువగా నిద్రిస్తాడు. మీరందరూ యోగులు. ఎలా నిద్రించగలరు? భగవంతుణ్ణి అభిలషించేవారు ఆయన్ని సాక్షాత్కరించుకోకుండా విశ్రమించరు. వారు తరచూ 'నేను ఇంకా భగవంతుణ్ణి దర్శించుకోలేదే' అని వ్యాకులత చెందుతారు. వారికి భగవత్ప్రసంగాలు తప్ప మరేవీ రుచించవు".

మీరు అనంతమైనదాన్ని పొందడానికి వచ్చారు. గడియారం వంక ఎందుకు చూడాలి? గడియారం ఎప్పుడు కూడా పరిమితమైనది, సాపేక్షమైనదానినే సూచిస్తుంది. భగవంతుని అనంతత్వాన్ని ఊహించాలంటే ఈ కాలపరిమితిని దాటి వెళ్ళాలి. నిమిషాలు, గంటలు, రోజులు ఈ విధంగా మీరు లెక్కలు కట్టే బుద్ధిని అలవరచుకుంటే ఆ భగవంతుని అనంతత్వాన్ని ఎన్నడూ అనుభూతం చేసుకోలేరు. లెక్కలు కట్టినంతసేపు దేశకాలాదులు ఉండనే ఉంటాయి. ఇదే మాయ యొక్క ఆవరణం. సత్యం అనేది ఈ పరిధులన్నింటిని అతిక్రమించి ఉన్నది. 'ఇప్పుడు సమయం రాత్రి పది గంటలు అయింది. ఇది నిద్రించే సమయం' అని మాకు ఎప్పుడూ అనిపించలేదు.

భగవంతుని నామాన్ని జపించడానికి నిర్దుష్టమైన సమయం, ప్రత్యేకమైన స్థలం కావాలా? గడియారాల ద్వారా కాలాన్ని లెక్కించడం వ్యర్థం. అవి ఒక రకమైన అవాంతరాలు. సూర్యుని వల్లనే మనకు కాలాన్ని గురించిన అవగాహన వస్తుంది. సూర్యుడు కూడా లేని ఒకానొక స్థితిని ఊహించడం తీవ్ర జపధ్యానాదుల వల్లనే సాధ్యం.

నిద్ర అనేది మనిషిని తన నిజ స్వభావాన్ని మరచేలా చేస్తుంది. నిజమైన సాధకులుగా మారాలంటే నిద్రను తప్పక జయించితీరాలి. శ్రీరామకృష్ణ గురుదేవులను ఇలా ప్రార్థించండి: 'ఓ దేవా! నా నిద్రించే సమయాన్ని తగ్గించు. తద్వారా ఎక్కువ సమయం నీ ఆలోచనలతో గడుపుతాను'.

గురుదేవులు కూడా రాత్రులందు జాగరణ చేస్తూ కాళీమాతను ప్రార్థించేవారు. ఆయన ఎప్పుడూ మెలకువగా ఉండి భగవద్ధ్యానంలో లయించిపోయేవారు. భగవంతునితో మమేకమై ఉండేవారు. నిద్రించేవారు కాదు. వారు మాత్రమే కాదు, వారి వద్దకు వెళ్ళేవారు కూడా 'నిద్రనే నిద్రపుచ్చారు'. ❖

(తిథి ప్రకారం అక్టోబర్ 12వ తేదీన శ్రీరామకృష్ణ పరమహంస సన్న్యాస శిష్యులైన స్వామి అఖండానంద మహరాజ్ జయంతి)

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+October+2015](http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+October+2015)**

* * *